
గాజులరామారం సర్కిల్ కార్యాలయం వద్ద..


బీపీఎస్ ఒలంపియాడ్ స్కూల్‌లో..


జీడిమెట్ల డివిజన్‌లో..


షాపూర్‌నగర్ చౌరస్తాలో..

వాడవాడలా మువ్వన్నెల

జెండా రెపరెపలు


బాలగంగాధర్ తిలక్ వేషధారణలో విద్యార్థి..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఘనంగా జరిగాయి. వాడవాడలా ఆయా సంక్షేమ సంఘాలు, అధికారులు, రాజకీయ పక్షాల నాయకులు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పలు పాఠశాల్లో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య స్ఫూర్తిని భావి తరాలకు వివరించే విధంగా పలు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

– కుత్బుల్లాపూర్


జగద్గిరిగుట్ట చైతన్యవిద్యానికేతన్ స్కూల్‌లో..


కుత్బుల్లాపూర్ గ్రామంలో..


భారతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో విద్యార్థులు..


గాజులరామారం బ్రైట్ విల్లా స్కూల్‌లో..


సాయినగర్‌లో..


కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో..


జీడిమెట్ల పారిశ్రామికవాడలో..


గాజులరామారంలో..


దూలపల్లిలో..


భగత్‌సింగ్‌నగర్‌లో ..


బాచుపల్లిలో ..


రాజీవ్‌గృహకల్ప అంగన్‌వాడీ కేంద్రంలో..


ఫ్రీడమ్ ఫైటర్ రాజేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న తహసీల్దార్ రెహమాన్‌ఖాన్


షాపూర్‌నగర్ క్యాపిటల్ పీజీ, డిగ్రీ కళాశాలలో..


షాపూర్‌నగర్‌లో..


హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో..

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

కుత్బుల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనందించడం సంతృప్తిని కలిగిస్తుందని బి ఫిట్ జిమ్ యజమాని మధుసూదన్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా బండ మాదారంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఆయన బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, బాక్సులు, ప్లేట్లు, ఇతర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మధుసూదన్‌రెడ్డి, సురోజిత్ సింగ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


విద్యార్థులకు సామగ్రిని అందజేస్తున్న మధుసూదన్ రెడ్డి

కార్యక్రమంలో ఎర్రోళ్ల ప్రవీణ్, శామ్యూల్, వెంకటేష్, రఘు, ప్రదీప్, రూపీనదేర్ సింగ్, మధు, సుశాంత్, భరత్ పాల్గొన్నారు.

నియామకం


దొంతుల రమేష్

సుభాష్‌నగర్: మేడ్చల్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా దొంతుల రమేష్‌ముదిరాజ్ నియమితులయ్యారు. గురువారం తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ ముదిరాజ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దొంతుల రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి ముదిరాజ్, దుర్గయ్య, వాసుదేవరావు, జీతయ్య తదితరులు పాల్గొన్నారు.

విరబూసిన బ్రహ్మకమలం



నిజాంపేట్: బాచుపల్లి ఇంద్రానగర్‌లోని రామ్మోహన్‌రెడ్డి నివాసంలో శుక్రవారం బ్రహ్మకమలం విరబూసింది.. పుష్కర కాలానికి ఒకసారి మాత్రమే పూసే బ్రహ్మకమలాన్ని చూసేందుకు పరిసర ప్రాంత వాసులు రామ్మోహన్‌రెడ్డి ఇంటికి క్యూ కట్టారు.

'హైడ్రా' కొరడా

ఎర్రకుంట పరిసరాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

- హైడ్రా కమిషనర్ పరిశీలించిన 24 గంటల్లోనే కూల్చివేతలు షురూ


అపార్ట్‌మెంట్ భవనాలను కూల్చివేస్తున్న దృశ్యం

నిజాంపేట్: చెరువుల పరిరక్షణపై దృష్టి సారించిన హైడ్రా ఫిర్యాదులు అందిన వెంటనే అక్రమణ నిజమని తేలితే చర్యలు ప్రారంభిస్తోంది. బాచుపల్లిలోని ఎర్రకుంట ఎఫ్‌టిఎల్‌లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఈ నెల 1న వచ్చిన ఫిర్యాదుతో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ నెల 14న ఎర్రకుంటను పరిశీలించారు. 15న తెల్లవారు జామునే కూల్చివేతలకు ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే బాచుపల్లి లోని సర్వే నెంబర్ 134లో సుమారు 3.03 ఎకరాల్లో ఎర్రకుంట విస్తరించి ఉంది. అయితే ఈ చెరువు పరిసర ప్రాంతాల్లో 30 ఏళ్ల క్రితం లేవుట్ చేసి ప్లాట్‌లుగా చేసి విక్రయించారు. అయితే ఇక్కడ ఈ లేఅవుట్‌లోని సర్వే నెంబర్ 48,49 తో ఉన్న పత్రాలతో ఎర్రకుంట ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తూ నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ గత కొంత కాలంగా జిల్లా కలెక్టర్, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 1న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ బుధవారం కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎర్రకుంటను సందర్శించారు. సంబంధిత అధికారులతో పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం కూల్చివేతకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు మూడు అపార్ట్‌మెంట్‌లను కూల్చి వేశారు. ఐదంస్తుల భవనాలను భారీ జంబో క్రేన్‌ల సహాయంతో నేలమట్టం చేశారు. సాయంత్రం వరకు రెండు భవనాలను పూర్తిగా నేలమట్టం కాగా మరో భవన కూల్చివేత పనులు కొనసాగుతున్నాయి.

అభివృద్ధి ఫలాలు పేదలకు అందాలి


గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్సీ తదితరులు

- జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి
- కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ
- హాజరైన కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్లు, సమరయోధులు


మాట్లాడుతున్న పట్నం మహేందర్‌రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రగతి పథంలో నడిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... 'అభయ హస్తం' పథకం కింద రూ. 500 రాయితీపై జిల్లాలో 74,457 మందికి వంట గ్యాస్ సరఫరా పథకం అమలవుతోందన్నారు. ఇప్పటి వరకు 1,2,393 సిలిండర్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.

- జిల్లాలో నిత్యం 5 లక్షల మంది చొప్పున ఇప్పటి వరకు 11.75 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నారు. తద్వారా రూ. 270 కోట్ల మేర లబ్ధిపొందినట్లు తెలిపారు.
- గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 2,33, 515 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తద్వారా రూ. 50.12 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని పొందారన్నారు.
- జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచామన్నారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లకు రూ. 12 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. పంట రుణమాఫీ పథకం కింద రైతు కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున జిల్లాలో రెండు విడతల్లో రూ. 17.81 కోట్ల పంట రుణాలను మాఫీ చేశామన్నారు. తద్వారా 3094 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.
- 'రైతు బీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 రైతుల కుటుంబాలకు రూ. 27.25 కోట్లు నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.
- యువత నైపుణ్యాల అభివృద్ధి భాగంగా జిల్లాలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో అల్వాల్, మేడ్చల్, శామీర్‌పేట్‌లలో ఐటీలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టామన్నారు.
- జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని 24 శాతం నుంచి 33 శాతానికి పెంచటం లక్ష్యంగా మేడిపల్లి, దూలపల్లి, కండ్లకోయ, నారపల్లిలో అటవీ బ్లాకులు, నాగారంలో పట్టణ ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశామన్నారు.
- కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి (రెవెన్యూ), రాధికాగుప్తా(లోకల్ బాడీస్), డీఆర్‌ఓ హరిప్రియ, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, స్వాతంత్ర్య సమర యోధులు, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

జీడిమెట్ల: రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని బాలానగర్ ఏసీపీ హన్మంతరావు అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని షాపూర్‌నగర్ రామ్‌హాస్పిటల్ అధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ హన్మంతరావు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి సంవత్సరంలో ఒక్కసారి రక్తదానం చేస్తే రక్తం లేక దేశంలో ఒక్కరు కూడా మృతి చెందరని ఆయన్నారు. కార్యక్రమంలో డా.ధనుంజయరెడ్డి, డా.నితిన్‌రెడ్డి, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, ఎస్సై హరీష్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులపైనే దేశ భవిష్యత్తు


విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

రంగారెడ్డినగర్: నేటి విద్యార్థులపైనే రేపటి దేశాభివృద్ధి ఆధారపడి ఉందని కుత్బుల్లాపూర్ మండల విశ్రాంత మండల విద్యాధికారి ఆంజనేయులు అన్నారు. గురువారం రంగారెడ్డినగర్ డివిజన్ పంచశీలకాలనీలోని దివంగత రవితేజ మూడో వర్ధంతి సందర్భంగా రవితేజ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జింకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గాంధీనగర్, భగత్ సింగ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల, ప్రగతి హై స్కూల్‌లలో చదివిన ఎనిమిది మంది విద్యార్థులను సన్మానించి నగదు పారితోషికాలతో పాటు బహుమతులు అందజేశారు. గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరాములు అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కష్టపడి చదివి కంటే ఇష్టపడి చదివితే భవిష్యత్తులో సత్ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయురాళ్లు కల్పనా రెడ్డి, అనురాధ, బి.ఇందిర, మోతే రాజేశ్వర్, సూర్యనారాయణ, భాషయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, రవితేజ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఫుడ్స్ కంపెనీపై ఎస్ఓటీ దాడులు

సుభాష్‌నగర్: కాలం చెల్లిన మసాలాలతో తినుబండారాలు తయారు చేస్తున్న కంపెనీపై మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు కొరడా ఝులిపించారు. సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ నగర్‌లో జీపీ ఫుడ్స్ పేరుతో స్నాక్స్ తయారు చేస్తున్నారు. గురువారం సదరు కంపెనీపై దాడులు నిర్వహించిన మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు తినుబండారాల్లో కాలం చెల్లిన మసాలాలను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. రూ. 1.20 లక్షల విలువైన మసాలాలను స్వాధీనం చేసుకుని కంపెనీని సీజ్ చేశారు. ఈ మేరకు పరిశ్రమ యజమాని దశరథపై కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

సుభాష్‌నగర్: గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. సూరారం ప్రధాన రోడ్డులోని కట్టమైసమ్మ ఆలయం ఎదురుగా ఉన్న లింగాచెరువులో గురువారం మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు సూరారం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటికి తీశారు. మహిళ మృతదేహం కుళ్లిపోయి గుర్తు పట్టలేని విధంగా ఉందని, ఆమె వయస్సు 50 ఏళ్లు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

హిందువులపై దాడులు దారుణం


ర్యాలీని ప్రారంభిస్తున్న బీజేపీ నేత భరతసింహారెడ్డి

కుత్బుల్లాపూర్: బంగ్లాదేశ్‌లో ఎంతో మంది హిందువులను ఊచకోత కోశారని, ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. గురువారం బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ జీడిమెట్ల పైపులైన్ రోడ్డులోని అపార్ట్‌మెంట్ల వాసులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భరతసింహారెడ్డి జెండా ఊపి ర్యాలీని పారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజాలో ఇజ్రాయిల్ దాడులపై నిరసనలు తెలిపిన పలు రాజకీయ పార్టీలు బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై నోరు మెదడం లేదన్నారు. బాలీవుడ్ సినీ నటులపై అప్పట్లో ఆల్ ఐస్ ఆన్ గాజా అని సోషల్‌మీడియాలో హోరెత్తించారని, వారంతా ఇప్పుడు ఏమయ్యారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపి శాంతిని నెలకొల్పేలా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రతిభకు సత్కారం



దుండిగల్: విధి నిర్వహణలో ఉత్తమ పని తీరు కనబర్చిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందిని సత్కరించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ టి.నరసింహ రాజు, దుండిగల్ మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సునీత, దుండిగల్ పీఎస్ కానిస్టేబుల్ రజినికాంత్‌లు అవార్డులు అందుకున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వివేకానంద్ పలువురు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. గత రెండు నెలలుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా విధులు నిర్వహిస్తున్న 16 మంది కార్మికులను శాలువాలతో సన్మానించారు.